
కాంగ్రెస్ ఏడాది పాలనపై
బీఆర్ఎస్ ఛార్జ్ షీట్
FAILED

# ఏడాది పాలన - ఎడతెగని వంచన

ఏడాది పాలన చూస్తే.. ఏమున్నది గర్వకారణం..?
కాంగ్రెస్ పాలన సమస్తం.. ప్రజాపీడన పరాయణత్వం.



బడి పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు
అందర్నీ నడిరోడ్డు మీదికి ఈడ్చిన కాంగ్రెస్ సర్కార్

# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం.
## అమలు చేయకుండా అన్ని వర్గాలకు అన్యాయం..



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

దివాలా దివాలా అని దిక్కుమాలిన ప్రచారం..
రాష్ట్ర ఖ్యాతిని దిగజార్చి, పరపతి లేకుండా
చేసిన రేవంత్ సర్కార్



బీఆర్ఎస్ పాలనలో
పురోగమనం



కాంగ్రెస్ పాలనలో
తిరోగమనం

# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## రైతు సంక్షేమానికి రాహు కాలం...
## పండుగ లాంటి వ్యవసాయానికి కాంగ్రెస్ గ్రహణం

- సంపూర్ణ రుణమాఫీ జరగక రైతన్న బతుకు ఆగం
- రైతు బంధుకు రాం రాం..
- కౌలు రైతులకు, ఉపాధి కూలీలకు ఎదురు చూపులు
- అన్ని పంటలకు బోనస్ బోగస్..
- పంట కొనుగోళ్లలో ఆలస్యం, రైతన్నకు తీరని నష్టం
- వరంగల్ డిక్లరేషన్ పేరుతో పెద్ద దోఖా

**ఏడాది పాలనలో ప్రాణాలు కోల్పోయిన రైతులు: 565**






# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన
## మొట్ట మొదటి హామీ మహాలక్ష్మి మహా మోసం

- ప్రతి నెలా రూ. 2500 అతీగతీ లేదు.
- తులం బంగారం ఎగ్గొట్టారు.
- బతుకమ్మ చీరల ఊసే లేదు
- కేసీఆర్ కిట్టు లేదు, న్యూట్రీషన్ కిట్టు లేదు.
- ఒక్క బస్సు తప్ప అన్నీ తుస్సే.
- రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచక పోవడంతో మహిళల ఇక్కట్లు



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## నమ్మి ఓటేసిన నిరుద్యోగులను నిండా ముంచిండు..
## నోరెత్తిన విద్యార్థుల వీపులు పగల గొట్టిండు..




- ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అని మోసం.
- నిరుద్యోగ భృతి నాలుగు వేలు జూటా
- జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ రిలీజ్
- గ్రూప్ 1 ప్రిలిమ్స్ పాత విధానంలోనే 1:50తోనే పూర్తి చేసి చెవిలో పువ్వు
- గ్రూప్ 2 పోస్టుల సంఖ్య 2వేల నుంచి 3 వేలకు పెంచుతామని మోసం
- 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ అని మరో మోసం
- జీవో 29 తెచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లకు మంగళం.
- బిఆర్ఎస్ ప్రభుత్వ నోటిఫికేషన్లకు నియమాకపత్రాలు ఇచ్చి 55వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు డబ్బా



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## నాడు ఎవరెస్టు శిఖరాన్ని తాకిన గురుకులాల ఖ్యాతి,
## నేడు పాడెనెక్కుతున్న విద్యార్థులు

- విశ్వాసం కోల్పోతున్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు..
- కుక్కకాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లతో ఆసుపత్రుల పాలు
- మధ్యాహ్న భోజనంలో పురుగులు
- ఫుడ్ పాయిజన్ కేసులతో ప్రాణాలు కోల్పోతున్న విద్యార్థులు
- మూసివేత దిశగా 6000 ప్రభుత్వ పాఠశాలలు

**ఆసుపత్రి పాలైన విద్యార్థుల సంఖ్య -906**
**ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల సంఖ్య - 49**



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

**చేయూత పేరుతో పింఛన్‌దారులకు మొండి చెయ్యి..**
**వృద్ధులను సైతం రోడ్డెక్కించిన దిక్కుమాలిన కాంగ్రెస్..**

- 4వేల పింఛన్ పెంపు లేదు..
- ఎగ్గొట్టిన రెండు నెలల పింఛన్ దిక్కు లేదు
- దివ్యాంగుల పింఛన్ 6వేలకు పెంచుతానని మోసం చేశారు
- వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు ఆసరా లేకుండా చేశారు






# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## పోలీసు కుటుంబాలను పోలీసులతోనే కొట్టించిన నీచమైన చరిత్ర

- పోలీస్ కుటుంబం నుండే నేనూ వచ్చాను అన్నడు..నేడు ఆ పోలీసులను సైతం రొడ్డెక్కించాడు
- ఏక్ పోలీసు విధానం అమలు చేయాలని అడిగితే 39 మందిని సస్పెండ్ చేసాడు. 10 మందిని ఉద్యోగం నుంచి తొలగించాడు.
- ప్రజల రక్షణ కోసం పని చేసే పోలీసు కుటుంబాలకే రక్షణ లేకుండా పోయింది.
- పోలీసు బాధలు తెలుసు అని ఎన్నికల సమయంలో మొసలి కన్నీరు కార్చాడు. అధికారంలోకి రాగానే ముసుగు తొలగించాడు.



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## ప్రభుత్వ ఉద్యోగులను సైతం మభ్యపెట్టాడు..
## అధికారంలోకి రాగానే మొండి చెయ్యి చూపాడు

- అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న డీఏలు తక్షణం చెల్లిస్తామన్నడు.
- ఐదు డీఏల్లో ఒక్కటే ఇచ్చి ఉద్యోగులను పండుగ చేసుకో అన్నడు.
- పీఆర్సీ ప్రకటించి ఆరు నెలల్లోపే సిఫార్సులు అమలు చేస్తామని మాట తప్పిండు
- ఉద్యోగ, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక్క రూపాయి చెల్లించని వైనం.
- నిధులు లేక పంచాయతీ కార్యదర్శుల అప్పుల పాలు.





# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## ఆటోవాలా పై రేవంతు కక్ష సాధింపు..
## మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయక మొండి చెయ్యి

- ఆటో డ్రైవర్లు ఈఎంఐలు కూడా కట్టలేని పరిస్థితి.
- ఇప్పటి వరకు 89 మంది ఆటో డ్రైవర్ల మృతి.
- ఆరున్నర లక్షల ఆటో సోదరుల కుటుంబాల బతుకులు ఆగం

**కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పినవి..**

- ప్రతి ఆటో డ్రైవర్ కు ఏటా 12 వేలు. ✗
- ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం బోర్డు. ✗
- ప్రతి పట్టణంలో ఆటో నగర్ ఏర్పాటు. ✗





# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## కేసీఆర్ పాలనలో గొప్ప ప్రగతి..
## కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాల అధోగతి.

- గ్రామ పంచాయతీలకు నిధుల విడుదల లేదు
- గాలిలో దీపంగా పారిశుద్ధ్య నిర్వహణ
- కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులు సైతం డైవర్ట్
- చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించాలంటూ రోడ్డెక్కిన మాజీ సర్పంచులు
- మురికి కూపాలుగా పల్లెలు, పట్టణాలు
- బీఆర్ఎస్  నాటిన మొక్కలకు నీళ్ళు పోసే దిక్కు లేక,  పచ్చదనం మటుమాయం
- దోమలు పెరిగి చికెన్ గున్యా, మలేరియా, డెంగీ దెబ్బకు వందల మంది దవాఖాన పాలు.

పరిస్థితి చివరకు ఎక్కడికి వచ్చిందంటే.. "తెలంగాణలో అనారోగ్యకర పరిస్థితులున్నాయి అక్కడికి వెళ్తే చికెన్ గున్యా బారిన పడటం ఖాయం" అని అమెరికా అంటువ్యాధుల నియంత్రణ కేంద్రం (సీడీసీ) తమ దేశ పౌరులను హెచ్చరించింది.

**ఇది మన రాష్ట్రానికే కాదు, దేశానికే అవమానం.**



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## పేదోడి గూడు చెదరగొట్టిన రేవంత్ సర్కారు
## హైడ్రా, మూసి పునరుజ్జీవం పేరిట అక్రమ కూల్చివేతలు

- మానవత్వాన్ని, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి, రాజ్యాంగ విరుద్ధ చర్యలు..
- భూసేకరణ చట్టం 2013 అమలు చేయకుండానే చేస్తున్నట్లు పార్లమెంట్ కు నివేదిక
- డీపీఆర్ లేని ప్రాజెక్టుకు లక్షా 50వేల కోట్లు
- బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్ కు కుట్ర



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## ఫార్మా విలేజ్‌ల పేరిట పచ్చని పొలాల్లో చిచ్చు
## ప్రశాంతత కోల్పోయిన గిరిజన బతుకులు..

- హైదరాబాద్ లో సేకరించిన 15వేల ఎకరాలు కాదని పల్లెల్లో క్లస్టర్లు.
- లగచర్ల, న్యాల్కల్ లో రైతులు తిరుగుబాటు, ప్రజాసంఘాల అడ్డగింత.
- లగచర్లలో అర్ధరాత్రి ఎమర్జెన్సీ, గిరిజనుల అక్రమ అరెస్టులు
- తిరుగుబాటు దెబ్బకు దిగివచ్చి, ఫార్మాసిటీ గెజిట్ వాపస్
- ఇండస్ట్రియల్ కారిడార్ గా మార్చి మరో కొత్త డ్రామా
- ఇండ్లు కోల్పోయారు.. రోడ్డున పడ్డారు.. ఎవరు బాధ్యులు?





# ఏడాది పాలన - ఎడతెగని వంచన

## రాష్ట్రంలో శాంతి లేదు..భద్రతా లేదు..
## అసలు ఈ రాష్ట్రానికి హోం శాఖ మంత్రే లేదు..

- సోనియమ్మ ఆరు గ్యారంటీలు ఇస్తే..నేను ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తా అన్నడు.
- తీరా చూస్తే ఏడాది పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైంది.
- భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లింది
- నిరసన తెలిపే హక్కు లేదు, నిరంకుశత్వమే మిగిలింది.
- ఏడాది పొడుగునా నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, ఆంక్షలు, కంచెలు
- ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో కూడా ఎరుగని నిర్బంధ కాండను రుచి చూపిస్తున్నడు.
- ఎన్కౌంటర్లు లేని తెలంగాణ చేస్తానని..బూటకపు ఎన్కౌంటర్లకు తెరలేపిండు
- ప్రజాస్వామ్య పునరుద్దరణ అని చెప్పి ప్రజాస్వామ్య హననానికి పాల్పడ్డడు.





# ఏడాది పాలన - ఎడతెగని వంచన

పది సంవత్సరాల అభివృద్ధిని పన్నెండు నెలల్లో పాడు చేసిన్రు.
పురోగమన తెలంగాణను తిరోగమన తెలంగాణగా మార్చిన్రు.

సంక్షేమం కునారిల్లింది. సంక్షోభం ముంచుకొస్తున్నది.
అభివృద్ధి జాడలేదు, అణిచివేత విరుచుకుపడుతున్నది.
మొత్తం మీద ఏడాది పాలన ఎడతెగని వేదననే మిగిలించింది.



# ఏడాది పాలన - ఎడతెగని వంచన

ఏడాది పాలన చూస్తే.. ఏమున్నది గర్వకారణం..?
కాంగ్రెస్ పాలన సమస్తం.. ప్రజాపీడన పరాయణత్వం.

బడికి వెళ్లే చిన్నారుల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు,
వాంకిడి గురుకుల బిడ్డల నుంచి లగచర్ల గిరిజనుల వరకు,
నిరుద్యోగుల నుంచి ప్రభుత్వ ఉద్యోగుల వరకు,
ఏడాది పాలనలో విజయవంతంగా వంచించిండు రేవంత్ రెడ్డి.

## విజయోత్సవాలు కాదు,
## వంచనోత్సవాలు జరపండి